సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక

# ప్రజల అస్త్రం

ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 275 పేజీలు: 8 శనివారం 15 -2-2025 వెల: 5/రూ -

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



## ముంపు వాసులనూ వైసీపీ ప్రభుత్వం ముంచేసింది

- ఐదేళ్ల అరాచక పాలనతో తట్ట మట్టి పని కూడా చేయలేదు
- గుండ్లకమ్మ నిర్వాసితులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది
- ముంపు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- 20 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం పూర్తి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

- మిగతా 2వ పేజీలో



## ఆర్డీఎస్ఎస్ పథకంలో చేరతాం: భట్టి

- విద్యుత్ సంస్కరణల పథకంలో చేరికపై స్పష్టతనిచ్చిన ఉప ముఖ్యమంత్రి.. విద్యుత్‌పై మీడియాకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్: విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పునర్వ్యవస్థీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్ఎస్)లో రాష్ట్రం చేరనుందని



# స్వచ్ఛాంధ్ర మిషన్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

## పని ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి

- స్వచ్ఛాంధ్ర అనేది మనందరి కార్యక్రమం
- పిసిబి గాలి నాణ్యతను పరిశీలించాలి...
- నెట్ జీరో కార్యక్రమాలు అమలు చేయాలి
- 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు
- .. మొదటి స్థానంలో ఎన్టీఆర్.... చివరి స్థానంలో అల్లూరి జిల్లా
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి: స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని... వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు... అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా... ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు - మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.



## రాష్ట్ర కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్

తెలంగాణ బాధ్యతల నుంచి దీపాదాస్ మున్షీ తొలగింపు

2లో



## కొత్త సీఈసీగా జ్ఞానేశ్ కుమార్?

2లో



## హుర్రే.. ఇంకా ముందుగానే భూమ్మీదకు

# మోదీ పుట్టుకతో బీసీ కాదు

## కాంగ్రెస్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- ఆయన కులం గతంలో ఉన్నత వర్గాల్లో ఉండేది..
- గుజరాత్‌కు సీఎం అయ్యాక కులాన్ని బీసీల్లో కలిపారు
- ఇత్తేసి పొత్తు కుదిరారు.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ
- జనాభా లెక్కలు చెప్పని కేసీఆర్‌కు తెలంగాణలో జీవించే హక్కు లేదు
- కులగణనపై డిప్యూటీ సీఎం భట్టి, వర్గీకరణపై మంత్రి దామోదర పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- మిగతా 2వ పేజీలో



హైదరాబాద్: ప్రదానమంత్రి మోదీ(%ూవీ చీుతీవఅనతీు వీశీనఱ%)ని ఉద్దేశించి రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీ పుట్టుకతో బీసీ కాదని, ఆయన కులం గతంలో ఉన్నత వర్గాల్లో ఉండేదని, గుజరాత్‌కు సీఎం అయ్యాక ఆయన తన కులాన్ని బీసీల్లో కలిపి ఇత్తేసి పొత్తు కుదిరాదని అన్నారు. మోదీ సర్టిఫికెట్ మాత్రమే బీసీదని, మనస్తత్వం ఇందుకు వ్యతిరేకమని విమర్శించారు. తాను బీసీ ప్రధానిని కనుక ఇక ఎవరూ అవసరం లేదన్నట్టుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావు, ఆయన కుటుంబ సభ్యులపై కూడా సీఎం విరుచుకుపడ్డారు.



## మాపై వాళ్లు ఎంత పన్ను వేస్తే..

# మేమూ అంతే విధిస్తాం

- ప్రధాని మోదీ సమక్షంలోనే తేల్చిచెప్పిన డొనాల్డ్ ట్రంప్
- వైట్‌హౌజ్‌లో ఇరువురు దేశాధినేతల కీలక సమావేశం
- భారత్‌కు ఎఫ్-35 యుద్ధ విమానాలు విక్రయిస్తాం
- తహవ్వుర్ రాణానూ అప్పగిస్తామని ట్రంప్ ప్రకటన
- అక్రమ వలసదారులను వెనక్కు రప్పిస్తాం: మోదీ

వాషింగ్టన్: తమ ఉత్పత్తులపై భారత్ ఎలా సుంకాలను విధిస్తే.. తాము అలానే ప్రతీకార సుంకాలు వేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ముందే ఆయన ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టారు. అమెరికా పర్యటనలో భాగంగా శుక్రవారం వైట్‌హౌజ్‌లో ట్రంప్‌తో మోదీ సమావేశమయ్యారు. పలు ద్వైపాక్షిక, వాణిజ్య అంశాలపై చర్చించిన తర్వాత ఇరువురూ ఉమ్మడిగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ..

- మిగతా 2వ పేజీలో

ప్రజల అస్త్రం

శనివారం
15 -2-2025

# స్వచ్ఛాంధ్ర మిషన్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

- మిగతా 2వ పేజీలో

జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశిరచే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు... బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో... ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని... పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాకు ర్యాంకులు ఇచ్చారు. పట్టాణాభివృద్ది శాఖ పరిథిలో డోర్ టు డోర్ కలెక్షన్ కు 15 పాయింట్లు, సోర్స్ సెగ్రిగేషన్ కు 35 పాయింట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు, లెగసీ వేస్ట్ క్లియరెన్స్ కు 10 పాయింట్లు, లిక్విట్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు.

# మాపై వాళ్లు ఎంత పన్ను వేస్తే.. మేమూ అంతే విధిస్తాం

- మిగతా 2వ పేజీలో

'ఇండియా మా ఉత్పత్తులపై ఎలా సుంకాలు విధిస్తే.. మేమూ అలానే విధిస్తాం. భారత్‌తో పరస్పర సుంకాలు ఉంటాయి' అని పేర్కొన్నారు. కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ విధిస్తున్న దిగుమతి సుంకాలు చాలా అన్యాయం, ఎక్కువగా ఉన్నాయని అన్నారు. భారత్‌కు అతిపెద్ద చమురు, గ్యాస్ సరఫరాదారుగా అమెరికా మారగలిగే ఒక ఒప్పందాన్ని చేసుకుంటున్నట్టు ప్రకటించారు. భారత్‌తో వాణిజ్య లోటును తగ్గించడంలో ఇది భాగమని చెప్పారు. ఈ ఏడాది నుంచి భారత్‌కు ఆయుధ విక్రయాలు కొన్ని బిలియన్ డాలర్లు పెరిగుతాయని, ఎఫ్–35 ఫైటర్ జెట్లను సైతం భారత్‌కు సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇస్లామిక్ ఉగ్రవాద ముప్పును ఎదుర్కొనేందుకు భారత్, అమెరికా కలిసి పని చేయనున్నట్టు ట్రంప్ చెప్పారు. 26/11 ముంబై పేలుళ్ల నిందితుడు తహవ్వుర్ రాణాను వెంటనే భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపినట్టు ప్రకటించారు. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీ తీసుకురావాలని బ్రిక్స్ దేశాలు ఆలోచిస్తున్నాయనే వార్తలపై ట్రంప్ ఘాటుగా స్పందించారు. మోదీతో భేటీకి ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బ్రిక్స్ ఒక చెడ్డ ప్రతిపాదనను తెచ్చింది. దీనిని ఎవరూ అంగీకరించరు. డాలర్‌తో ఆటలాడితే 100 శాతం సుంకాలు విధిస్తానని నేను చేసిన హెచ్చరికతో ఇప్పుడు ఆ ప్రతిపాదన గురించి మాట్లాడేందుకు వారు(బ్రిక్స్ దేశాలు) భయపడుతున్నారు. ఒకవేళ ఈ ప్రతిపాదనను అమలు చేయాలని వారు అనుకుంటే మళ్లీ నా దగ్గరకు వచ్చి సుంకాలు వద్దని అడుక్కోవాల్సి వస్తుంది. ఈ మాట నేను చెప్పిన మరుక్షణమే బ్రిక్స్ అంతమైంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

**అక్రమ వలసదారులను రప్పించేందుకు సిద్ధం: మోదీ**

అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను వెనక్కు రప్పించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ ప్రకటించారు. ఎవరైనా అక్రమంగా వేరే దేశంలోకి



ప్రవేశించి, నివసించే హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. మొత్తం మానవ అక్రమ రవాణా వ్యవస్థపైనే పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాగా, ట్రంప్‌తో భేటీలో అదానీ అంశం చర్చకు వచ్చిందా? అని మోదీని మీడియా ప్రతినిధి ఒకరు ప్రశ్నించారు. రెండు దేశాలకు చెందిన ఇద్దరు ప్రముఖ నేతలు ఎప్పుడూ అలాంటి వ్యక్తిగత అంశాలపై చర్చించరని మోదీ బదులిచ్చారు. ట్రంప్ అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చినట్టుగా, తనకు భారతదేశ ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. భారత్‌లో క్యాంపస్‌లు ప్రారంభించాల్సిందిగా అమెరికా విద్యాసంస్థలను ఆహ్వానించారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్, నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్, బిలియనీర్ ఎలాన్ మస్క్‌తో మోదీ సమావేశమయ్యారు.

# మోదీ పుట్టుకతో బీసీ కాదు

- మిగతా 2వ పేజీలో

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జనాభా లెక్కలు చెప్పని కేసీఆర్‌కు తెలంగాణలో జీవించే హక్కు లేదని అన్నారు. మరోమారు నిర్వహిస్తున్న కులగణనలో అయినా వివరాలు ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు సామాజిక బహిష్కరణే శిక్ష అని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ సమావేశంలో తీర్మానం చేస్తున్నామని, అందరూ ఆమోదించాలని కోరారు. శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఎ.మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలో కులగణన చేసిన తీరును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎస్సీలను వర్గీకరించిన తీరును మంత్రి దామోదర రాజనర్సింహ.. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పారదర్శకంగా కులగణన: 'దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రెండు సమస్యలకు పరిష్కారం చూపే దిశలో మేం ప్రయత్నిస్తుంటే ప్రత్యర్థి రాజకీయ పక్షాలు, ఆ పార్టీల నేతలు ఆరోపణలతో, లేనిపోని అపోహలు సృష్టిస్తూ కుల గణన తప్పుల తడక అనే అభిప్రాయం కలిగించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. దేశ వ్యాప్తంగా కులగణన జరిగి బలహీన వర్గాల లెక్క తేల్చి వారి కోటా, వాటా వారికివ్వాలనేది రాహుల్‌గాంధీ ఆలోచన. ఆ దిశలోనే ముందుకెళ్లి తెలంగాణ ప్రజలకు రాహుల్ ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు పారదర్శకంగా కులగణన చేశాం. కేసీఆర్ గతంలో కాకి లెక్కలతో సర్వే చేశాడు. చెట్ల మీద విస్తరాకులు కుట్టి ఇదే బైబిల్, ఖురాన్, భగవద్గీత అన్నాడు. ఆయన చేసిన లెక్క సక్కదనమైనది అయితే, ఎస్సీల్లో 59 ఉప కులాలుంటే ఆయన సర్వేలో 82 కులాలు ఎలా వచ్చాయి? రాష్ట్రంలో అందరినీ లెక్కపెడుతున్నప్పుడు కేసీఆర్, ఆయన కొడుకు, అల్లుడు వివరాలు ఎందుకు ఇవ్వలేదు? అలా వివరాలు ఇవ్వని కేసీఆర్‌కు తెలంగాణలో జీవించే హక్కు, మాట్లాడే హక్కు లేదు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, పోచంపల్లి వాళ్ల లెక్కలు చెప్పలేదు. కుల గణన చేయడం ఆ గ్యాంబ్లర్స్‌కు ఇష్టం లేదు. ఎందుకంటే వీళ్ల లెక్క తెలిస్తే గత ప్రభుత్వంలో నాలుగు మంత్రి పదవులు ఎలా తీసుకున్నారని బీసీలు అడుగుతారని, కడుగుతారని, వంగబెట్టి దంచుతారని తెలుసు. వీరి జనాభాకు వార్డు మెంబర్ కంటే ఎక్కువ పదవులేవీ రావు. అందుకే ఈ లెక్క రాకూడదని కేసీఆర్ కుట్ర చేస్తున్నాడు. మనకు తెలియకుండానే ఆ కుట్రలో మనం భాగస్వాములవుతున్నాం. నేను సవాల్ చేస్తున్నా.. మేం చేసిన కులగణనలో ఒక్క తప్పులేదు..'అని ముఖ్యమంత్రి అన్నారు. 'కొందరు కాంగ్రెస్‌కు నేనే ఆఖరు సీఎం అని అంటున్నారు. అయినా ఫర్వాలేదు. మా నాయకుడి మాట నిలబెట్టేందుకే ఈ కులగణన చేశాం. నాయకుడిచ్చిన మాటను నిలబెట్టడం మా ్యధర్మమని, ఏ త్యాగానికైనా సిద్ధమయ్యే ముందుకెళ్లాం. అయినా దొంగ లెక్కలు ఇలా రాస్తారా? దొంగ లెక్కలు రాయాలనుకుంటే మా జనాభా 5 శాతం ఎందుకు చూపిస్తాం. 15%–%20 శాతం చూపిస్తాం కదా? కొందరు మైనార్టీల లెక్కలెలా తీస్తారని అంటున్నారు. గతంలో బీసీల్లో ఐదు గ్రూపులున్నాయి. అందులో ముస్లింలు కూడా ఉన్నారు. అందుకే వారి లెక్క తీశాం..'అని రేవంత్ వివరణ ఇచ్చారు. 'బీసీల లెక్కలు రాకూడదన్నదే మోదీ, కేడీల ప్రయత్నం. తెలంగాణలో మా ప్రభుత్వం అన్ని కులాల లెక్కలు తీసిందని, అదే పని దేశవ్యాప్తంగా ఎందుకు చేయరని పార్లమెంటులో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారు. అందుకే రాష్ట్ర బీజేపీ నేతలు కూడా దీన్ని తప్పుల తడక అనే ముద్ర వేసి కోల్డ్ స్టోరేజీలో పెట్టాలనుకుంటున్నారు. నిజంగా మోదీకి బీసీలపై ప్రేమ ఉంటే 2021 లోనే జనాభా లెక్కలు తీసి అందులో కులగణన చేసేవారు. రేపు చేయబోయే జనగణనలో అయినా బీసీ కులాల లెక్క తేల్చాలి. నిజంగా మేం చేసిన లెక్కలు తప్పయితే మోదీ దేశ వ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాష్ట్రంలోని బీసీల లెక్కలు తేల్చాలి. ఇవిగో మోదీ లెక్కలు, ఇవిగో రాహుల్ లెక్కలు అని ప్రజల ముందు పెట్టాలి..'అని సీఎం అన్నారు. 'ఎస్సీలను వర్గీకరించి రిజర్వేషన్లు పంపిణీ చేశాం. దీన్ని కూడా తప్పు పట్టాలని కొందరు చూస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు దీన్ని చాలెంజ్ చేయండి. ఏ లెక్క, ఏ వార్డు, ఏ కుటుంబంలో తప్పు ఉందో చెప్పమని అడగండి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ఇళ్ల ముందు మేల్కొలుపు డప్పులు కొట్టండి. అప్పుడు కూడా వివరాలు ఇవ్వకపోతే సామాజిక బహిష్కరణ శిక్ష విధించండి..'అని సీఎం వ్యాఖ్యానించారు. సమావేశంలో కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సభ్యులు పొన్నం ప్రభాకర్, సీతక్క, మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ముంపు వాసులనూ వైసీపీ ప్రభుత్వం ముంచేసింది

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతిఅద్దంకి :** ఒక్కసారి అంటేనమ్మి ఐదేళ్లు అధికారమిచ్చిన ప్రజలకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నరకం చూపెట్టారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశెపాడు మండలంలో గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ముంపుకు గురైన యర్రబాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఏడు ముంపు గ్రామాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుండ్లకమ్మ ముంపు గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పాఠశాలలు, దేవాలయాల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. ముంపు గ్రామాలను ఆదుకుంటుందని అభయమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూఐదేళ్లు అధికారం అనుభవించినగుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వాసితుల మీద జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం కనీస కనికరం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తట్ట మట్టి పని కూడా చేయలేదని దుయ్యబట్టారు. ప్రాజెక్ట్ తో పాటు నిర్వాసితులను కూడా జగన్ రెడ్డి నట్టేట ముంచి గాలికొదిలేశాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన తప్పులుఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాపాలుగా మారాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయానని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. గుండ్లకమ్మ నిర్వాసితుల సమస్యలు ఎప్పుడో పరిష్కారం అవ్వాల్సి ఉన్నా వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో పనులు ఆలస్యమయ్యి ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వెల్లడించారు. గుండ్లకమ్మ నిర్వాసితులకు న్యాయం చేసి, వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా గొట్టిపాటి స్పష్టం చేశారు. అనంతరం యర్రబాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కాలనీ వాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను గొట్టిపాటిఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీఎస్ఎస్ పథకంలో చేరతాం: భట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం రాత్రి ప్రజాభవన్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలను, సాధించిన పురోగతిని వివరించారు. కేంద్రం 2021 ఆగస్టు 17న ప్రవేశపెట్టిన ఆర్డీఎస్ఎస్ పథకంలో రాష్ట్రం చేరినా, కేంద్రం పెట్టే షరతుల్లో భాగంగా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లను బిగించే ప్రసక్తే లేదన్నారు. రామగుండంలో తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలోనే 800 మెగావాట్ల కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తామని తెలిపారు. గతంలో తాము పేర్కొన్నట్టు ఇందులో సింగరేణి సంస్థ భాగస్వామ్యం ఉండదన్నారు. ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 16,877 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశామని, రాష్ట్రం 21,398 మెగావాట్ల గరిష్ట విద్యుత్ సరఫరా సామర్థ్యన్ని కలిగి ఉండడంతో ఇబ్బంది ఉండదన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌ను మారుస్తూ ఏఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. దీపాదాస్ మున్షీని తప్పించి, ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్(%వీవవఖుఎంప్త్రఱ చీఞతీఞయిఖఅ%)కు బాధ్యతలను కట్టబెట్టింది. ఈ మేరకు ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఇక పార్టీ సీనియర్ నేత కొప్పుల రాజుకు జార?ండ్ వ్యవహారాల ఇన్‌చార్జ్ బాధ్యతలు కట్టబెట్టారు. వీరితోపాటే మరో ఏడుగురు సీనియర్ నేతలను వివిధ రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే ఇన్ చార్జ్‌గా ఉన్న మాణిక్‌రావ్ థాక్రేను గోవాకు పంపిన ఏఐసీసీ, కేరళ బాధ్యతలను పర్యవేక్షిస్తున్న దీపాదాస్ మున్షీకి రాష్ట్ర బాధ్యతలను అదనంగా కట్టబెట్టింది. అప్పటి నుంచి ఆమె పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా ఉంటున్నారు. అయితే పార్టీనేతలకు ఆమె అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని, ప్రభుత్వంతో పార్టీని సమన్వయం చేయడంలో విఫలమయ్యారనే విమర్శలొచ్చాయి. ఇటీవల కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీ.. పార్టీలో నెలకొన్న అసంతృప్తిని తట్టిలేపింది. ఆమె సారథ్యంలో సీఎల్పీ భేటీ నిర్వహించి సరిదిద్దే ప్రయత్నం చేసినా,.. ఈ అంశం ఏఐసీసీకి చేరింది. ఆమెస్థానంలో పూర్తిస్థాయి నేతకు బాధ్యతలు కట్టబెట్టాలని నిర్ణయించారు.

## హుర్రే.. ఇంకా ముందుగానే భూమ్మీదకు సునీతా విలియమ్స్!

భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ మరింత ముందుగానే భూమ్మీదకు రానున్నారా?. మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌తో ఎనిమిది నెలలుగా ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లోనే చిక్కుకుపోయిన ఆమెను వెనక్కి రప్పించే ప్రక్రియ మరింత వేగవంతం కానుందా?.. అసలు మేటర్ ఏంటంటే..మార్చి నెలాఖరులో లేదంటే ఏప్రిల్ మొదటి వారంలో క్రూ–10 మిషన్ నిర్వహించాలని నాసా భావించింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములను స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ రాకెట్ ద్వారా ఐఎస్ఎస్(%×ూూ%)కు పంపాలనుకుంది. అయితే ఈ ప్రయోగంలోనే సునీత, విల్‌మోర్‌లను తిరిగి భూమ్మీదకు రప్పించేందుకు స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ 'ఎండేవర్'ను వినియోగించబోతోంది. తొలుత మార్చి 25వ తేదీన ఈ ప్రయోగాన్ని షెడ్యూల్ చేయగా ఇప్పుడది ముందుకు జరిగింది. మార్చి 12వ తేదీనే ఈ ప్రయోగం నిర్వహించబోతున్నారని నాసా(%చీూూూ%) ధృవీకరించింది.

# వెలిగొండ ప్రాజెక్ట్ సాధనకై సిపిఐ ధర్నాను జయప్రదం చేయండి

## వెలిగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి.

## వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి పిసీ పల్లి మండలాన్ని చేర్చాలి.

## కనిగిరి ప్రాంతంలోని రిజర్వాయర్లను వెలుగొండ ప్రాజెక్ట్ కు అనుసంధానించాలి.

## నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజ్ అందించాలి.




**అస్త్రం న్యూస్: కనిగిరి:** పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని అలాగే వెనుకబడిన ప్రాంతాలైనటువంటి పీసీ పల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వై. రవీంద్రబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక దర్శి చెంచయ్య భవనం నందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వై. రవీంద్రబాబు ఆధ్వర్యంలో వెలుగొండ ప్రాజెక్టుపై సిపిఐ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ వై. రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 40 సంవత్సరాల నుండి తాగు, సాగునీరు వస్తున్నాయని కలలు కంటున్న ప్రజల ఆశలు కలగానే మిగిలిపోయాయి, ఎన్నికల సమయంలో నాయకులు మమ్మల్ని గెలిపించండి మేము మీకు నీళ్లు ఇస్తామని చెప్పి గెలిచిన తర్వాత చెప్పిన మాట ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయి వారి స్వార్ధ ప్రయోజనాలకు ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్నారని ప్రకాశం జిల్లాకు సమృద్ధిగా నీరు అంది జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్లో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు రెండు వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని సిపిఐ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కనిగిరి ప్రాంతంలోని పునుగోడు, గొల్లపల్లి రిజర్వాయర్లను, అలాగే పామూరు మండలంలోని మోపాడు రిజర్వాయర్, పిసి పల్లి మండలంలోని పాలేటి గంగ రిజర్వాయర్, వెలిగండ్ల మండలంలోని గండి రిజర్వాయర్, లను అనుసంధానం చేసి వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈనెల 17వ తారీఖున జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్లోనూ సిపిఐ పార్టీ తరఫున ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. ఈ ధర్నాలో భాగంగా ఈ నెల 17వ తారీకు సోమవారం కనిగిరి డివిజన్లోని ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుంది. ఈ ధర్నాను కనిగిరి ప్రాంత ప్రజలంతా జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ యాసిన్ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పశ్చిమ ప్రకాశం జిల్లా వాసుల జీవనాడని ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లా వాసులకు తాగు సాగునీటి సమస్య తీరుతుందని ఎదురుచూస్తున్న ప్రజలకు నిరాసే ఎదురవుతుందని త్వరితగతిన ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని అలాగే కనిగిరి ప్రాంతవాసులైనటువంటి కామ్రేడ్ గుజ్జుల ఎలమందరెడ్డి, కామ్రేడ్ పూల సుబ్బయ్య, కామ్రేడ్ కోటపాటి గురుస్వామి రెడ్డి, సానికొమ్ము కాశిరెడ్డి, కామ్రేడ్ రావులపల్లి చెంచయ్య, ఇంకా అనేకమంది కమ్యూనిస్టు మేధావులు, నాయకులు, కార్యకర్తలు పార్లమెంట్, శాసనసభ, చట్టసభలతో పాటు ప్రజా ఉద్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధించడం జరిగిందని కనిగిరి ప్రాంతంలోని పిసీ పల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్ట్ పరిధిలోకి చేర్చాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ జిపి రామారావు మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ప్రకాశం జిల్లాతో పాటు కనిగిరి ప్రాంత వాసుల చిరకాల స్వప్నమని త్వరితగతిన ఈ ప్రాజెక్ట్ పూర్తిచేసి కనిగిరి ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందించే విధంగా అధికారులు కృషి చేయాలని ఈ నెల 17వ తారీకు సోమవారం కనిగిరి సబ్ డివిజన్ ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాను కనిగిరి ప్రాంత వాసులు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కు సంబంధించిన గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐటీయుసి నాయకులు ఖాసిం పీరా, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్మెంబర్ పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, ఆచారి తదితరులు పాల్గొనడం జరిగింది.



# మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావును కలిసిన ఎపిటీఎఫ్ నాయకులు

**కనిగిరి : అస్త్రం న్యూస్ :** కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావును మండల ఎపిటీఎఫ్ నాయకులు శుక్రవారం శీలంవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కదిరి పెద్దల్లుడు విష్ణు స్వరూప్ అకాలమరణం బాధాకరమని సానుభూతి వ్యక్తంచేశారు. అనంతరం విద్యారంగం అభివృద్ధికి ఎపిటీఎఫ్ సంఘం బలోపేతానికి తమసహకారం అందించాలని తెలిపి మండలంలో పాఠశాలల విలీన ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధికి చేసినకృషి చారిత్రాత్మకమని అన్నారు .అదేవిధంగా శీలంవారిపల్లెలో జూనియర్ కళాశాల ఏర్పాటుతో ఆర్థికస్థోమత లేక చదువు మానుకున్న పిల్లలకు ఉచితంగా స్వంతఖర్చుతో అన్నివసతులు కల్పించడం గొప్పవిషయమని తెలిపి పలువిషయాలు చర్చించారు. ఈసందర్భంగా కదిరిబాబురావును కలిసినవారిలో ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్,తోటశ్రీనివాసులు, జె.యస్. ఆనంద్ బాబు,జి.రామకృష్ణ, డి.సుబ్బారాయుడు, అహ్మద్, సీఆర్పీ సతీష్, రమేష్ ,పలువురు ఉన్నారు

# యర్రగొండపాలెంలో మెగా జాబ్ మేళాకు భారీ స్పందన –

## ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం





**యర్రగొండపాలెం అస్త్రం న్యూస్:-**పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ.. వెనుకబడిన పశ్చిమ ప్రాంత నిరుద్యోగ యువత కోసం ఎన్ని జాబ్ మేళాలు అయిన నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో 21 కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. అనంతరం టీడీపీ మండల నాయకులు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్ అందజేశారు...కార్యక్రమంలో జిల్లా స్కిల్ సెంటర్ మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, పలు శాఖల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, భారీగా అభ్యర్థులు పాల్గొన్నారు...

# న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం





**యర్రగొండపాలెం అస్త్రం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవ అధికార సంస్థ వారి ఉత్తర్వుల మేరకు యర్రగొండపాలెం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని చెంచుపాముల కాలనీలో శుక్రవారం డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభిన్నమైన అంగవైకల్యం కలిగిన వారిని గురించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించారు. వ్యాధి చికిత్సల గురించి చెప్పారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేశారు. అన్ని విధాలుగా అర్హులై ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సంక్షేమ పథకాలు అందని ఎడల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించవచ్చునని తెలపారు. న్యాయ సేవ అధికార సంస్థ ప్రజలకు ఎప్పుడూ సేవ చేయడానికి సిద్ధంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని,అటువంటి వారిపై తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సౌకర్యాల పట్ల ఆరా తీశారు. చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం కోర్టు న్యాయవాది గుండారపు గాలేశ్వరరావు,లీగల్ వాలంటీర్ షేక్ వలీసాహెబ్,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పాలంకయ్య,మహిళా పోలీస్ రాధాదేవి. అంగన్వాడీ టీచర్ శాంతిబాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లల స్థితిగతులపై రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వే



**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 10 నుంచి 24 వరకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారుల సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు ఇంటింటి సర్వే నిర్వహించబడుతోంది. ఈ క్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా కోర్టు సూచనలతో మండల న్యాయ సేవాధికార సంస్థ (కందుకూరు కోర్టు) సారథ్యంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్, వైద్య శాఖ సమన్వయంతో సింగరాయకొండ మండలం డ్రైవర్ పేట కాలనీలో శుక్రవారం సర్వే నిర్వహించారు. పోషకాహార లోపం గల చిన్నారుల తల్లులకు తగిన సూచనలు, సలహాలు అందజేయడంతో పాటు, బాల్య వివాహాల కీడు గురించి అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలు తల్లులుగా మారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బాల్య వివాహాలు నేరమని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ రిజ్వాన, న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం షేక్ నసిమూన్, కందుకూరు కోర్టు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# 16 న సింగరాయకొండలో టెన్ని కాయిట్ జట్ల ఎంపిక

## జిల్లా కార్యదర్శి ఎన్ టి ప్రసాద్

**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** తీర ప్రాంత ఒత్సాహిక క్రీడాకారుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రకాశం జిల్లా టెన్నీ కాయట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 న సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం లో జిల్లా జట్ల ఎంపిక జరుగుతుందని జిల్లా కార్యదర్శి ఎన్ టి ప్రసాద్ మీడియాతో వివరించారు. ఆయన శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సింగరాయకొండ లో స్త్రీ పురుష టెన్ని కాయిట్ క్రీడాకారుల జట్టు ఎంపిక జరుగుతుందని ఇక్కడ ఎంపికయిన జట్టు క్రీడాకారులు తూర్పు గోదావరి జిల్లాలో ఈ నెల 21,22 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొటారని ఆయన వివరించారు. ఔత్సాహిక స్త్రీ పురుష క్రీడాకారులు సింగరాయకొండ 16 వ తేదీ జరిగే జిల్లా జట్టు ఎంపిక లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ వివరిస్తూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి ఎంపికలు ఎంతగానో ఉపయోగ పడతాయని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. క్రీడా కారుల ఎంపిక పోటీ లోపా ల్గొనడలచిన టెన్ని కాయిడ్ క్రీడాకారులు పూర్తి వివరాల కోసం




సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పి డి కె శంకర రావును సంప్రదించి పొందవచ్చని జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ వివరించారు.

# ఎట్టకేలకు మంజూరైన భూ పరిహార నిధులు

## ఫలించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కృషి

## నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ భూ పరిహారం మజూరు

## 116.44 ఎకరాలకు 12.50 కోట్లు మంజూరు

కనిగిరి అస్త్రం ప్రతినిధి : ఎట్టకేలకు భూ పరిహారం నిధులు మంజూరు కావడం పై సర్వత్ర సంతోషం వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అందులో భాగంగానే నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ కు సంబంధించిన పనులు వేగవంతంగా జరిగేందుకు మార్గం సుగమం అయినట్లు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ రైల్వే లైన్ పనులకు గాను 116.44 ఎకరాలకు 12.50 కోట్లు మంజూరు అయ్యాయని, ఈనెల 4న నారా లోకేష్, సి ఎస్ విజయానంద్ ను కలసి పరిహారం మంజూరు గురుంచి వినతిపత్రం అందజేయడం జరిగిందని. నడికుడి – శ్రీకాళహస్తి మార్గంలో ప్రతిపాదించిన గార్లపేట స్టేషన్ నుండి కనిగిరి స్టేషన్ పరిధిలోని 2.7 కిలోమీటర్ల పరిధిలో ఉన్న భూములకు సంబంధించిన పరిహారం ఈ రోజు 12,38,68,265 / – మొత్తం 116.44 ఎకరాలకు సంబంధించిన రైతుల ఖాతాల్లో జమచేయడమైనదని. రైతుల ఖాతాల్లో భూ పరిహారం జమ కావడం రైలు మార్గ పనులు వేగవంతంగా సాగేందుకు అవకాశం ఉంటుందని. దీంతో కనిగిరి నుంచి పామూరు వరకు సంబంధిత మార్గంలో రైల్వే పనులు మరింత చురుగ్గా సాగుతాయని. ఇందుకు సహకరించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు, సి ఎస్ విజయానంద్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఎన్నికల్లోఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని రాబోయే కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.





## కందుకూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

### కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు,

### జిల్లా కలెక్టర్, ఎస్పీ, సబ్ కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి

### ముఖ్యమంత్రి పర్యటన సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయండి : మంత్రి ఆనం

**కందుకూరు : అస్త్రం న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పెద్దఎత్తున స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు : మంత్రి ఆనం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వారికి కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలి : మంత్రి ఆనం జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు


## సింగరాయకొండ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### వ్యక్తికి తీవ్ర గాయాలు



**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** ప్రకాశం జిల్లా: సింగరాయకొండ మండలంలోని జాతీయ రహదారిపై బి కె టి ఫ్యాక్టరీ సమీపంలో గురువారం ఉదయం ఓ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫోర్ వీలర్ వాహనం రహదారిపై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని అస్సాం రాష్ట్రానికి చెందిన అనిల్ గోయల్‌గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అతనికి సహాయం అందించగా, సమాచారం అందుకున్న సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర 108 అంబులెన్స్ ద్వారా గాయపడిన వ్యక్తిని ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన వ్యక్తి పరిస్థితి ఇంకా తెలియాల్సి ఉంది. పూర్తి వివరాలు సేకరించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పరిశీలన కొనసాగుతోంది.

## గేదలను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి



**పొన్నలూరు అస్త్రం ప్రతినిధి:** ద్విచక్ర వాహనాన్ని గేదెలు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. పొన్నలూరు గ్రామానికి చెందిన పందిళ్ల మధుబాబు (27)శుక్రవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై పొన్నలూరు నుండి కందుకూరు వెళుతుండగా మార్గమధ్యలోని శీతల గిడ్డంగి వద్దకు వెళ్లేసరికి పొలంలో నుండి రోడ్డుపైకి ఒక్కసారిగా గేదలు అడ్డురాగా వాహనదారుడు వాటిని గుద్దుకుని రోడ్డుపై పడి పోయాడు. తలకు బలమైన గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందగా అంతట విషయం తెలుసుకున్న పొన్నలూరు ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికితరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# సంజీవయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి


## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ. డోలా

**ఒంగోలు అస్త్రం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితాన్ని నేటి యువత ఆదరసంగా తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయులు అన్నారు. సంజీవయ్య 105వ జయంతిని సందర్భంగా శుక్రవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాఢ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, పలు సంఘాల నాయకులతో కలిసి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదరికంలో పుట్టినప్పటికీ ఉన్నత చదువులు, ఉన్నత వ్యక్తిత్వంతో ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వంటి ఎన్నో పదవులను అధిష్టించిన వ్యక్తి సంజివయ్య అన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఆయన ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టాడన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలు, అంకితభావానికి నిదర్శనం సంజీవయ్య జీవితం అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మేయర్ మాట్లాడుతూ కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్య మంత్రి స్థాయికి చేరుకొన్న సంజీవయ్య జీవితం ఎంతో ముందికి ఆదర్శప్రాయమన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన వితంతు, వృద్ధాప్య పెన్షన్లు, లా–కమిషన్, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లు అనేక భూ సంస్కరణల వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎంతే సేవ చేసారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడిఅర్జున్ నాయక్, జిల్లా బీసీసంక్షేమ అధికారి అంజల ఐసిడిఎస్ పిడి హీనా సుజన్, మైనార్టి కార్పొరేషన్ ఈడి ధనలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ఈఐఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ జయ. దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్ర, బిళ్ళా చెన్నయ్య దారా అంజయ్య, యదాల బుజ్జి, కాకుమాను రవి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ను భారీ మెజార్టీ తో గెలిపించాలి....

### రామడుగు మండలంలో ఎమ్మెల్సీ ఓటు ప్రచారం

**చొప్పదండి/ రామడుగు, అస్త్రం, ఫిబ్రవరి 14:** పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని శుక్రవారము రోజున రామడుగు మండలం లోని తిర్మలాపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్, మాజి మండల అధ్యక్షులు తడకొండ అంజలి హన్మంతు, మాజి సర్పంచ్ సత్యరాజవర్మ, మాజి సర్పంచ్ బక్కశెట్టి నర్సయ్య, కట్ల శంకర్, ఇండ్ల పోచమల్లు, గంగాధర శంకరయ్య, తడగొండ విష్ణు తదితరులు పాల్గొన్నారు.






## మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి ని కలిసిన బి జె పి నాయకులు



**మఠంపల్లి, ఫిబ్రవరి 14, అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలానికి చెందిన బి జె పి నాయకులు హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, బి జె పి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా కృషిచేయాలనీ సూచించిన ట్లు పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పతల్ల పుల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దుండిగల్ల ఎల్లయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సంపతి ఆదినారాయణ యాదవ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు ఆరాల అంజి,మాజీ ఎంపిటిసి గుండెపంగు కొండలు, హస్సేన్, గుండెబోయిన నాగరాజు, అంజి, జోష్, కోటి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# వృద్ధుని పూరిల్లు దగ్ధం సహాయం కోసం ఎదురు చూపు



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** కొయ్యూరు మండలం, బాలరాం గ్రామం లో గురువారం తెల్లవారు జాము 4 గంటల సమయంలో నీలం మాదాలు నివసించే పూరిల్లు ప్రమాద వసత్తు దగ్ధం అయ్యిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటన లో ప్రాణాపాయం ఏమీ జరగలేదని, వృద్ధుని ఇంటిలో వున్న సామాను అలాగే ప్రభుత్వం అందించే పెన్షన్ 50000 నగదు మంటల్లో కాలి బూడిద అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా నీలం మాదాలు స్పందిస్తూ తాను వంటరివాడినని, పనికి వెళ్లలేని వయస్సు అని, ఇప్పుడు నేను ఎక్కడ తలదాచుకోవాలని వున్న డబ్బు అంతా కాలిపోయిందని ఇప్పుడు నా జీవనం ఎలా అని విలపిస్తున్న సంఘటన అక్కడి వారిని తీవ్రంగా కలచివేసింది.ప్రభుత్వం స్పందించి తక్షణ సహాయం కింద వృద్ధునికి సహాయం చేయ్యాలనీ అధికారులను వేడుకుంటున్నారు.

# అంగన్ వాడీల అభివృద్ధిపై శిక్షణ



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** పోషణ బీ పడాయి బీ శిక్షణ కార్యక్రమం ఐసిడిఎస్ కొవ్వూరు పరిధిలోని అర్బన్అంగన్వాడీలకు సంబంధించి కొవ్వూరు పట్టణంలో అల్లూరి నాగరత్నం గార్ల హైస్కూల్ నందు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ మమ్మీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి చిన్నారిపై శ్రద్ధ కనబరిచి వారికి విద్యతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, మానసిక, శారీరక ఎదుగుదలకు తీసుకోవలసిన అంశాలపై క్రింది స్థాయి నుంచి ఒక నాణ్యమైన బంగారు భవితకు బాటలు వేసే విధంగా అంగన్వాడి సిబ్బందికి మెరుగైన శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 50 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ ఉదయభాను, విజయలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించబడుతున్నాయి.

# బర్డ్ ఫ్లూ పై అవగాహన కల్పించాలి

**డి ఎ హెచ్ ఓ పశుసంవర్ధక శాఖ**




**పాడేరు అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** అల్లూరి సీతా రామరాజు జిల్లాకోడిగుడ్లు మాంసం పై బర్డ్ ఫ్లూ యొక్క అపోహలు లేకుండా పశు వైద్యులు ప్రజలకు చైతన్య చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.సీ. హెచ్. నరసిం హులు సూచించారు.స్థానిక పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో జిల్లాలోని అసిసెంట్ డైరెక్టర్లు మరియు పశు వైద్యులకు సమావేశం నిర్వహించారు, 21వ లైఫ్ స్టాక్ సెన్సేస్ ఈ నెల లోపల పూర్తి చేయవలసిందిగా ఇంకా మిగిలి ఉన్న 373 గ్రామాలను తొందరగా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.అలాగే గొర్రెలకు మేకలకు టీకాలు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.

# పేరబత్తులను గెలిపించండి

**దేవీపట్నం అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంనియోజకవర్గందేవిపట్నం మండలం లోగ్రాడ్యుయేట్స్ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి పేరబత్తుల రాజశేఖరం ఫాంప్లేట్ ఇచ్చి తమ అమ్యూల్యమైన ఓటును రాజశేఖరం కి మొదటి ప్రధాన్య ఓటు వేసి గెలిపించాలని పరగసానిపాడు, డి రావిలంక, బోడిగూడెం, కొండమొదలు, తాళ్లూరు, తెలిపేరు, మెట్టగూడెం,తాడివాడా,పెనిపాడు ఆర్ అండ్ ఆర్ గ్రామాల్లో పేరాబత్తుల కరపత్రాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు,మాంద్రు మధుసూదన్ రావు, కష్టడ్ ఇంచార్జ్ మాగపు బాబురావు,కేశవరపు పండు, చవలం శివరామకృష్ణ,కీర్తి గంగరాజు, బి రాజారెడ్డి,కుంజం కళ్యాణి టైలర్ నాని,పుటపాలి మలేష్,జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు, ప్రధానకార్యదర్శి కొమరం దొరబాబు, మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గాప్రసాద్, పి.న్ మూర్తి, ఐనవిల్లి భద్రం, కోండ్ల సురేష్ రెడ్డి,పాల్గొన్నారు.



# ఆదాయం అధికం అభివృద్ధి శూన్యం!!!

## లక్షల్లో ఆదాయం కనిపించిన సౌకర్యాలు!!!

## స్పందించిన అధికారులు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు









చోడవరం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: ప్రజా చక్రం ప్రగతి పదం అనే నానుడితో ఆర్టీసీ సంస్థ కొనసాగుతోంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి సురక్షితంగా గమ్యం చేరండి, మీ ప్రాణాలకు మేము భరోసా ఇస్తాం అనే నానుడితో ఆర్టీసీ సంస్థ రాష్ట్రంలో కొనసాగుతుంది. అయితే ప్రాంతాలవారీగా ఏర్పడిన బస్ కాంప్లెక్స్ లలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ప్రజల ప్రయాణానికి పూర్తిస్థాయిలో సహకారం అందించాల్సిన ఆర్టీసీ సంస్థ ప్రజల నుండి సంస్థ నుండి వచ్చే ఆదాయంపై దృష్టి సారిస్తుంది తప్ప ప్రయాణికులకు సౌకర్యాలు అందించడంలో వెనకడుగు వేస్తుందనడానికి నిదర్శనాలు ఎన్నో.అనకాపల్లి జిల్లాలో చోడవరం మండలంలో ఆర్టీసీ కాంప్లెక్స్ కు ఆదాయం అధికంగా ఉన్నప్పటికీ ప్రయాణికులకు సౌకర్యాలు కనిపించడం లేదనే ఆరోపణలే అధికంగా బస్ కాంప్లెక్స్ యొక్క బోర్డు పోయి ఏళ్ళు గడుస్తున్న బోర్డు ఏర్పాటు చేయకపోవడం చూస్తుంటే యాజమాన్యం ఎంత శ్రద్ధతో ప్రయాణకులకు సేవలు అందిస్తుందో అర్థమవుతుంది. అనకాపల్లి జిల్లాలో గల చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ కుఆదాయం బారెడు ఉన్నఅభివృద్ధి మూరెడు అన్న చందంగా వ్యవహరిస్తుందని తప్పదు. చోడవరం కాంప్లెక్స్ కు 28 షాపులో ఉన్నాయి.ఒక్కొక్క షాపుకి 35000 నుండి 3 లక్షల రూపాయల చొప్పున నెలసరి ఆదాయం లభిస్తుంది. వాస్తవంగా అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ కు మించి ఆదాయం చోడవరం కాంప్లెక్స్ లో లభిస్తుందని అభిప్రాయాలు లేకపోలేదు. ఇంత ఆదాయం ఉన్నప్పటికీ కాంప్లెక్స్ లోఫ్యాన్ లైట్లు ఉండవు, లైట్లు సరిగా పనిచేయవు, తాగునీరు అందదు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా దర్శనమిస్తుంటాయి, అదే కాకుండా దుర్గంధం వెదజల్లుతుంది, కాంప్లెక్స్ ఆవరణం అంధకారంగా మారడంతో జేబుదొంగలకు మహా అవకాశం ఉందని ప్రయాణికులు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అధికారులు స్పందించి చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ను అభివృద్ధి పరచాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. కాగా ఈ డిపోకు సంబంధించిన సమస్యలపై తెలుసుకునేందుకు అనకాపల్లి డిపో మేనేజర్ నంబర్ 9959225585,కు శుక్రవారం 7.18 సమయంలో ఫోను చేసిన డిపో మేనేజర్ స్పందించలేదు. ప్రయాణికుల సంక్షేమమే మా ధ్యేయం అంటూ ప్రకటన గుప్పించే ఆర్టీసీ యాజమాన్యం పత్రికా విలేకరులు ఫోను చేసిన స్పందించలేదంటే సామాన్యులు ఫోన్ చేస్తే స్పందిస్తారా అన్నది అంత చిక్కని ప్రశ్నగా మారింది.

# దివ్యాంగులను గుర్తించేందుకు ఇంటింటా సర్వే

**దేవీపట్నం అస్త్రం ప్రతినిధి:** 0 నుండి 18 సం,, రాలు లోపు ఉన్న దివ్యాంగులకు పెన్షన్ రాకపోతే టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించండన్నారు.ఈ సందర్భంగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీరాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ మాట్లాడుతూఅల్లూరి సీతారామరాజుజిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం,మంటూరు గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్ద భీం పల్లి-2 అర్ అండ్ అర్ కాలనీ మడి పల్లి గ్రామంలో ఈ రోజు దివ్యాంగులు గుర్తించే కార్యక్రమం ద్వారా ఇంటి ఇంటికి వెళ్ళి దివ్యాంగులైన రాచ రాజ శేఖర్ రెడ్డి,ముర్ల వెంకట రమణ రెడ్డి,ముర్ల ప్రేమ కుమారి,తోకల కృష్ణ రాజు అనువారిని వారి కుటుంబ సభ్యులను కలసి దివ్యాంగుల పెన్షన్ వస్తుందో లేదో అడిగి తెలుసుకున్నమన్నారు.0 నుండి 18 సం,,రాలు లోపు ఉన్న దివ్యాంగులకు ఎవరికైనా పెన్షన్ రాని ఎడల మండల న్యాయ సేవా అధికార సంస్థ రంపచోడవరం ల్యాండ్ నెంబర్:08864 243 248 కు లేదా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూ ఢిల్లీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు పూర్తి వివరాలకు కోసం సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ కారం రామన్న దొర, ఎం.ఎల్.హెచ్.పి పి.చద్ర కళ,జి.ఎస్.ఏ.ఎన్.ఎం. కె.రామ తులసి,అంగన్వాడి కార్యకర్త వి.రామ తులసి,ఆయా కె. మంగ,ఆశ వర్కర్ కె.వీరాయమ్మ పాల్గొన్నారు.






# ముంపు గ్రామాల సమస్యలు గుర్తించండి

**దేవీపట్నం అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ముసునిగుంట పునరావాస కాలనిలో సబ్ కలెక్టర్ మరియు ప్రాజక్ట్ అడ్మినిస్ట్రేటర్ దవళేశ్వరం నిర్వశితుల సమస్యలు పైన వినతులు తీసుకున్నారు.44గ్రామాల పునరావాస కాలనీలలో పూర్తి స్థాయిలో సౌకర్యలు కల్పించాలేదని, ప్రభుత్వ కళాశాల నిర్మాణం ఇప్పటికి నిర్మించ లేదని స్కూల్ భవనం లో విద్యాభోదన సౌకర్యల మధ్య సాగుతుందని జిల్లాలో రెండు సార్లు మొదటి స్థానం రాగ మరొకసారి రెండవ స్థానం వచ్చింది. స్థలం కేటాయించిన నిర్మాణం లేదని ప్రధానంగా కొన్ని గ్రామాలకు స్మశాన వాటిక కేటాయించలేదు. కేటాయించిన వాటికి సౌకర్యలు లేవనిప్రభుత్వం ఇచ్చిన బ్లూ ప్రింట్ లో ఇచ్చినటువంటి ఇరవైఆరు కాలంస్ లో కేవలం పదినుంచి పదిహేను లోపే నిర్మించారాని బిల్లులు డ్రచేసారని అలానే గ్రామాల్లో చనిపోయిన వారికి సంబందించినటువంటి ఇంటి పట్టాలను కానీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కానీ వారి కుటుంబ సభ్యులకు ఇవ్వలేదు స్కూల్ భవనాలు, అంగన్వాడి భవనాలు లేవని, డీ పట్టాలకు నష్టపరికరం మరియు భూ నష్టపరిహారం కానీ భూమికి భూమి కేటాయింపు కాలేదని చాలా మంది యువతి యువకులకు ఆర్ అండ్ ఆర్, పునరావాసలు కానీ ఇవ్వలేదని వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి కమిటీ వేసి నిర్వశితులకు న్యాయం చెయ్యాలని జనసేనపార్టీ మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కల్పనా శ్రీ, దేవీపట్నం తాసిల్దార్ కే సత్యనారాయణ, పలువురు నిర్వాసితులు పాల్గొన్నారు.

# నాటు సారా బట్టి పై మెరుపు దాడి

- 20 లీటర్ల సారాతో పాటు ముగ్గురు వ్యక్తులు అరెస్ట్
- బెల్లం దిమ్మలు నిల్వచేసిన గిడ్డంగిపై దాడులు
- 242 బెల్లం దిమ్మలు స్వాధీనం
- చోడవరం ఎక్సైజ్ సీఐ పాపునాయుడు



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** దేవరాపల్లికి సమీపంలోని ఒడ్డు చింతలవారి కళ్లాలు దాటిన తరువాత గుట్టుగా నడుపుతున్న నాటుసారా బట్టిపై చోడవరం ఎక్సైజ్ సిఐ కె.వి.పాపునాయుడు ఆధ్వర్యంలో ఎక్సైజ్‌సిబ్బంది శుక్రవారం మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 20 లీటర్ల సారాతో పాటు ఇద్దరు వ్యక్తుల్ని పట్టుకున్నారు. సారా తయారీకి వినియోగించే బెల్లం కొనుగోలుపై వారిద్దరు ఇచ్చిన సమాచారంతో బెల్లం దిమ్మలు నిల్వ చేసిన గిడ్డంగిపై దాడులు నిర్వహించారు. అక్కడ అక్రమంగా నిల్వ చేసిన 3650 కేజీలు బరువు కలిగిన 242 బెల్లం దిమ్మల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో సారా తయారీదార్లయిన వరదపురెడ్డి నాయుడు (35), పైలా నాగరాజు (27)తో పాటు బెల్లం విక్రయిస్తున్నగుప్తాజీని అరెస్టు చేసినట్లు సిఐ పాపునాయుడు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయం - 2 కార్యక్రమంలో భాగంగా గురు చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. తమ పరిధిలో 28 గ్రామాల్లో నాటుసారా విక్రయిస్తున్నట్లు తాము గుర్తించామన్నారు. ఆయా గ్రామాల్లో బెల్లం విక్రయదారుల్ని గుర్తించి వారికి ముందుగా నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. నోటీసులు ఇచ్చినా కొంత మంది బెల్లం విక్రయాలను కొనసాగిస్తున్నారన్నారు. అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. సారా రహిత గ్రామాలుగా ప్రతీ గ్రామాన్ని తీర్చిదిద్దడమే నవోదయం-2 కార్యక్రమ లక్ష్యమన్నారు. దానికి ప్రజలంతా సహకారం అందించాలన్నారు. దేవరాపల్లిలో జరిగిన ఎక్సైజ్ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది అప్పారావు, రాంబాబు, రాముునాయుడు, నాయుడుతో పాటు మహిళా సంరక్షణా కార్యదర్శి సంధ్యారాణి ఉన్నారు.



# ప్రారంభమైన పిసా శిక్షణ తరగతులు

**మంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్, వెలుగు కార్యాలయ్యాల్లో పిసా శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణ మూర్తి, పంచాయతీ విస్తరణ అధికారి వి చిన్నాన్న అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ శిక్షణా తరగతులకు హాజరైన 200 మంది సభ్యులకు మండల అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, వార్డు మెంబర్లు, వెలుగు సభ్యులు మహిళా మండల సభ్యులందరికీ స్వాగతం పలుకుతూ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు తెలియజేసారు. గిరిజనులందరుపిసా శిక్షణా తరగతుల్లో వారికున్న హక్కులను పరిధులను తెలుసుకోవాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమం లోపంచాయతీ రాజ్ చట్టము మాదకద్రవ్యాల నిర్మూలన, అటవీ హక్కుల చట్టం, పీసా ప్రాంతంలో చిన్న తరహా అటవీ ఉత్పత్తి పై పీసాకు గల అధికారాలు, పీసా గ్రామసభలు నిర్మాణం ప్రాధాన్యత , పిసా గ్రామసభల బలోపేతం ,పిసా పరిధిలో వివిధ రకాల భూములు - అధికారుల పరిధి ,షెడ్యూల్ ప్రాంతాల్లో భూమి అన్యాక్రాంత నివారణ, పిసా ప్రాంతంలో చిన్న తరహా ఖనిజాలు వాటిపై పీసాకు గల అధికారాలు గిరిజన చట్టాలపై సమగ్ర అవగాహన తదితర అంశములపై పూర్తిస్థాయి శిక్షణ ఇస్తున్నందున హాజరుకాబడిన సభ్యులందరూ శిక్షణా తరగతులను వినియోగించుకోవాలన్నారు. ఈ శిక్షణా తరగతులు గిరిజన వికాసానికి సమగ్ర గ్రామీణ నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందని కొనియాడారు. ఈ శిక్షణ కాలాన్ని సద్వినియోగం పరుచుకోవాలన్నారు. ఎల్ సింహాచలం,వి చిన్నాన్న,టి సూర్యనారాయణ,డి ప్రవీణ్ కుమార్, ఎన్సిసి సత్యరంజన్ పంచాయతీ కార్యదర్శులు శిక్షణా తరగతులు నిర్వహించారు.

# సమస్యల సాధన కోసం జిసిసి హమాలీల ఆందోళన






**పాడేరు అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** అల్లూరి సీతారామరాజు జిల్లా జిసిసి హమాలీలకు బస్తాలు ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచుతూ జీవో విడుదల వెంటనే చేయాలని, హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టారు. యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూరాష్ట్ర గిరిజన కార్పొరేషన్ వివిధ మండలాల్లో ఉన్న గోడౌన్స్ వద్ద రేషన్ సరుకులను మారుమూల గిరిజన సోదరులకు అందించడంలో గత అనేక సంవత్సరాల నుండి హమాలీలు చాలా కష్టపడుతున్నారని. ఘాటీ రోడ్లలో బస్తాలు వ్యాన్ లపై వేసుకొని హమాలీలు గ్రామాలకు వెళ్లి అన్లోడింగ్ చేసుకుని వస్తుంటారు. ఇలా వెళ్లే సమయంలో కొన్ని సందర్భాల్లో బళ్ళు యాక్సిడెంట్ గురవడం, హమాలీలకు దెబ్బలు తగలడం, ప్రమాదాలు జరగడం సంభవిస్తున్నాయి. వీరికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. గిరిజన కార్పొరేషన్ కు మంచి పేరు ప్రఖ్యాతలు ఇచ్చే విధంగా పనులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరిలో వీరికూలి రేట్లు పెంచుతూ జీవో విడుదల చేయాలి. కానీ సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇంకా జీవో విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారు. ఇటీవల కాజంలో రాష్ట్ర ప్రభుత్వం క్వింటాబస్తా ఎగుమతి, దిగుమతికి 3 రూపాయలు పెంచారు. కానీ జీవో రూపంలో ఇంకా విడుదల చేయకపోవడం వలన అది అమలు జరగడం లేదు. సివిల్ సప్లై హమాలీలతో పాటు జిసిసి హమాలీలకు కూడా ఒకేసారి కూలి రేట్లు పెంపుదల చేయాలని, జీవో కోసం రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ తో తమరు సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే దశాబ్దాలుగా జిసిసి నమ్ముకుని పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని. బస్తాలు ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచుతూ జీవో వెంటనే విడుదల చేయాలని,హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని,కనీసం వేతనం 26,000 అమలు చేయాలని,హమాలీలకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని,60 సంవత్సరాలు సర్వీస్ చేసి దిగిపోయిన హమాలీలకు గ్రాడ్యుట్ రూపంలో లక్ష రూపాయలు ఇప్పించాలని,హమాలీ కుటుంబాలకు రక్షణగా ఉండే ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని కోరుతూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు.

# బిడ్డ పుట్టిన వెంటనే జన్మ ధ్రువీకరణ పత్రాలు అందజేయండి

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్





**విశాఖపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** బిడ్డ పుట్టిన వెంటనే సంభందిత ధ్రువీకరణ పత్రాల్లో ఎటువంటి తప్పులు లేకుండా నేరుగా తల్లిదండ్రులకు అప్పగించేలా కెజిహెచ్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి,గొండు సీతారాం,కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణలు ఆదేశాలు జారీ చేశారు.విశాఖ జిల్లా పర్యటనలో ఉన్న వీరు శుక్రవారం కింగ్ జార్జ్ ఆసుపత్రి ఇన్చార్జిసూపరింటెండెంట్ డి.రాధాక్రిష్ణ సారధ్యాన సెంచినరీ హాలులో జరిగిన సమావేశంలో పిల్లల జన్మ,మరణ దినోత్సవ ధ్రువీకరణ పత్రాల్లో సత్వర తప్పొప్పులు సవరణలపై చర్చించారు.ఈ చర్చలో కమిషన్ సభ్యులుపద్మావతి,సీతారాం,కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణలు పిల్లల జనన,మరణ సర్టిఫికెట్లు అందించేందుకు పిల్లల వార్డుకు అనుసంధానంగా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారా,గత 2024 లో జనవరి నుండి డిసెంబర్ వరకు ఎంతమంది పిల్లలుజన్మించారు,ఎంతమంది మరణించారు,2024 జనవరి నుండి డిసెంబర్ 31 వరకు ఎంత మందికి ఈ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు,ఈ ధ్రువీకరణల్లో ఎన్ని తప్పులు సరిచేయమని సె క్షన్ 15 ప్రకారం ఎన్ని దరఖాస్తులు అందాయి,సరిచేసినవి ఎన్ని,పెండింగ్ లో ఉన్నవి ఎన్ని,అలాగే అక్షర దోషాలు మార్పులు చేర్పులు చేయాల్సిన అసిస్టెంట్ స్టాటస్టికల్ ఆఫీసర్,డిప్యూటీ స్టాటస్టికల్ ఆఫీసర్లు ఉన్నారా,ధ్రువీకరణ పత్రాల్లో కీలకంగా భావించే ఫారం నెంబర్లు 1,2 ల్లో వివరాలు పొందు పరుస్తున్నారా,జీవీఎంసీ స్టాటస్టికల్ అధికారి,వైద్య,ఆరోగ్య శాఖ,రీజినల్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయ డిఎస్ఓ,డిప్యూటీ డైరెక్టర్,ఏఎస్ఓలు ఎన్ని సార్లు ఆసుపత్రి రికార్డులు తనిఖీలు నిర్వహించారా,ఆయా ఆధారాలు ఉన్నాయా,బిడ్డ జన్మించిన వెంటనే సంభందిత తల్లిదండ్రుల పేర్లు ఆధార్ కార్డుల ప్రాతిపదికన నమోదు చేస్తున్నందున ఎందుకు అధిక శాతంలో తప్పులు దొర్లుతున్నాయి,తప్పులు దొర్లిన వాటికి సరిచేసి ఎన్ని రోజులకు అందిస్తున్నారు,ఆయా వివరాలు బోర్డుల రూపంలో ప్రదర్శిస్తున్నారా,బిడ్డ తల్లి పురిటిలోనే చనిపోయి,తండ్రి జైలులో ఉండి,వారి రక్త సంబంధీకులు బిడ్డ జన్మ దిన ధ్రువీకరణకు దరఖాస్తు చేసుకుంటే అటువంటి వారికి ఎలా అందిస్తున్నారో వైద్యాధికారులు నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పద్మావతి,సీతారాం,ఆదిలక్ష్మి త్రి పర్ణలు మాట్లాడుతూ పిల్లల వార్డు ప్రాంగణంలోనేడి.ఎస్.ఓ,ఏ.ఎస్.ఓ లో సారధ్యంలో జనన,మరణ ధ్రువీకరణ పత్రాలుఅందజేయాలని,బిడ్డ పుట్టిన పడక దగ్గరకే తప్పులు లేకుండా ధ్రువీకరణ పత్రాలు అందించాలని,తప్పులు దొర్లిన పాత ధ్రువీకరణ పత్రాల వారికి నిర్దేశించిన సమయానికే అందించేలా సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశాలు జరీ చేస్తున్నామని అన్నారు,అలాగే ఈ ధ్రువీకరణ పత్రాలు పబ్లిక్ కాపీలు గనుక ఎవరు దరఖాస్తు చేసినా ఇవ్వాల్సిందేనన్నారు.ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డి.రాధాకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఆదేశాలు,సూచనలు అనుసరించి త్వరిత గతిన చర్యలు చేపట్టి ఆసుపత్రిలో బాలల హక్కుల పరిరక్షణ,సంక్షేమానికి పూర్తి ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ సమావేశంలో ఆసుపత్రి సి.ఎస్.ఆర్.ఎం.ఓ,డాక్టర్ మెహర్, చిన్నపిల్లల వైద్య విభాగం అధిపతి డాక్టర్ బి.చక్రవర్తి,జి.వి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషా ప్రసాద్,ఆర్.ఎం.ఓ.డాక్టర్ ధవళ భాస్కర రావు,ఐ.సి.డి.ఎస్.ప్రోజెక్ట్ డైరెక్టర్ జి.జయదేవి,అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎస్.గోవింద రావు,చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి,ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్యకి ఘన నివాళులు అర్పించిన జిల్లా ఏఎస్పీఎం.దేవ ప్రసాద్



**అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా, జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులర్పించారు.దామోదరం సంజీవయ్య సంయుక్త మద్రాసు రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వం లో అనేక పదవులను నిర్వహించి ప్రజా సేవలో తమదైన ముద్ర వేశారు. 38 ఏళ్ల పిన్న వయసులో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ఘనత ఆయనదే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, ఎస్సైలు వెంకన్న, విశ్వనాథం, అలాగే జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గాజువాక లో రోడ్డు ప్రమాదం ఘటన స్థలంలోనే వ్యక్తి మృతి

## ట్రాఫిక్ సిబ్బంది నిర్లక్ష్యమే ప్రమాదాల కారణం???

## స్కూల్ జోన్ లో కనిపించని భద్రత నియమాలు!!!



విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గంలోని పాత గాజువాక సీఎంఆర్ సెంట్రల్ పరిసర ప్రాంగణంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇరువురు యువకులు భారీ ట్రక్కు కింద పడిపోవడంతో ఘటన స్థలంలోనే ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాలు ప్యాక్చర్ అయినట్లు తెలిపారు. ఈ పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా కార్పొరేట్ పాఠశాలలు ఉండటం వలన విద్యార్థులు రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయని ప్రమాదాలు నివారణలో భాగంగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు ఏవి ట్రాఫిక్ సిబ్బంది పాటించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల సమయంలోనైనా రోడ్డుకి ఇరువైపులా గార్డ్ ని నియమించాలని పలుమార్లు వినతిపత్రాలు అందజేసిన నాయకులు గానీ ట్రాఫిక్ సిబ్బంది సైతం పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి ప్రమాదాలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతానికి చెందిన పలువురు కోరుతున్నారు.

# సమ్మెదలో క్యాన్సర్ పై అవగాహన



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు సమ్మెద గ్రామంలో శుక్రవారం క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రొమ్ము, గర్భాశయం, నోటి క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎన్.లక్ష్మీదేవి, మహిళా పోలీస్ పి. రమ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళ్యాణి, ఆశ కార్యకర్త కె.దుర్గామణి, ఆశా వర్కర్లు జి.వరలక్ష్మి, డి. భవాని, వెలుగు సిసి పైడిరాజు, వివోఏ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



# పిడిఎఫ్ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం ప్రచారం

**అనంతగిరి, అస్త్రం ప్రతినిధి:** ప్రజా సంఘాలు,సిఐటియు పిడిఎఫ్, యుటిఎఫ్ బలపరిచిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ గెలుపు కోసం అనంతగిరి జడ్పీటీసీ దిశరి గంగరాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి దిసరి గంగరాజు మాట్లాడుతూచట్టసభలలో ప్రవేశించి ఉపాధ్యాయుల ఉద్యమానికి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సహకరించవలసిన ఎమ్మెల్సీలు చాలామంది ప్రభుత్వానికి తొత్తులుగా మారిపోతున్నరన్నారు, ఉపాధ్యాయ,విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో గాని,ఎదిరించి పోరాడడం లో గానీ చతికల పడుతున్నారు ప్రభుత్వం దగ్గర మెప్పు కోసం, పేరు కోసం ప్రలోభాలకు గురై మన ఉద్యమాన్ని తాకట్టు పెట్టిన ఎంతోమంది ఎమ్మెల్సీలను గతంలో మనం చూసాం. ప్రభుత్వం మారితే కండువాలు మార్చేసే ఎమ్మెల్సీలను కూడా మనం చూసాం ప్రభుత్వం తీసుకునే అసంబద్ధ నిర్ణయాలను ప్రశ్నించకుండావిద్యా వ్యతిరేక విధానాల విషయంలో ప్రభుత్వాన్ని ఒక్క మాట అనకుండాకింద ఉపాధ్యాయుల దగ్గర ప్రగల్బాలు పలికే ఎమ్మెల్సీలను చూసాం. కానీ యుటిఎఫ్ మద్దతు ఇచ్చిన ఎమ్మెల్సీలు ఏనాడు ప్రభుత్వంతో గాని పరిస్థితితో రాజీ పడకుండా ప్రభుత్వ విద్యను సంరక్షించే ఉద్యమాల్లో ఉపాధ్యాయ హక్కులను కాపాడే ప్రయత్నంలో ఎప్పుడు ముందుంటారన్నారు, కాబట్టి ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం బోధ నేతర పనులు రద్దు కోసం మన హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ విద్య పరిరక్షించబడడం కోసంసామాజిక స్పృహతో పాఠశాల విద్యను కాపాడుకునే దిశగా ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలలో యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ (ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) అభ్యర్థిగా కోరెడ్ల విజయ గౌరీ అభ్యర్థిత్వాన్ని బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా ఉపాధ్యాయులను అభ్యర్థిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టోకురు సర్పంచ్ కిల్లో మోస్యా, గిరిజన సంఘ నాయకులు సోమెల నాగులు, అనంతగిరి మండల యుటిఎఫ్ నాయకులు, హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముషిడిపల్లిలో ఘనంగా దుర్గాలమ్మ ఒడ్డు పండగ

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో శుక్రవారం దుర్గాలమ్మ ఒడ్డు పండగను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మహిళలు సారెను సమర్పించారు. తప్పెటగుళ్లు, మహిళల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జడ్పీటీసీ కర్రి సత్యం, వైసీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, కొప్పల వెలమ కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, సర్పంచ్ మతాల దేవుడమ్మ, ఎంపీటీసీ బొడ్డు లక్ష్మి, ఎ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ, మహిళా నాయకురాలు గొర్రెపోటు రమాదేవి, కొల్లి వెంకట్రావు, మతాల మధు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఉప ముఖ్యమంత్రి బూడితో సహా పలువురిని సత్కరించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది.






## గురుకుల కళాశాలను అకస్మిక తనిఖీ చేసిన డిసిఒ

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెనుగుపూడి గురుకుల బాలుర పాఠశాల / కళాశాలను డి సి ఓ సి. ప్రభావతమ్మ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడుతూ వచ్చే మార్చి నెలలో జరిగిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు విద్యార్థులను సమయత్వం చేయడానికి తగిన సూచనలు ఇచ్చారు.ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణతా సాధించాలని ఆమె విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ బోధించేటటువంటి జూనియర్ లెక్చరర్స్, ప్రిన్సిపాల్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి పరీక్షలలో విద్యార్థులందరినీ శత శాతం ఉత్తీర్ణత సాధించేలా తర్ఫీదు నివ్వాలన్నారు. అదేవిధంగా పాఠశాల పరిసరాలను, డార్మెటరీలను, వంట శాలను, డైనింగ్ హాలును సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ పి.రఘు, పిఈటి తరుణేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## దొడ్డవరం "వి ఆర్ పి" పై విచారణ

**కొయ్యూరు : అస్త్రం ప్రతినిధి:** మర్రివాడ పంచాయతీ దొడ్డవరం ఎన్ఆర్జీఏస్ లో విఆర్ పీ జుర్రా సత్తిబాబు గత కొంత కాలంగా పలు అవకతవకలకు పాల్పడుతున్నారంటూ సర్పంచ్, గ్రామస్తులు, ఉపాధి కూలీలు ఆరోపణలు చేయడం విదితమే. ఈ ఫిర్యాదు పై సర్పంచ్ తెలుగుదేశం నాయకులు "వి ఆర్ పీ" విధులలో పాల్పడుతున్న అక్రమాలు తెలియ పరుస్తూ అతడిని విధుల నుంచి తొలగించి కొత్త వారిని నియమించాలని మండల అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దొడ్డవరం గ్రామం లో



ఎమ్ పీ డి ఓ ఏస్ కే వి. ప్రసాద్ ఆదేశాల ప్రకారం ఏ పీ ఓ అప్పలరాజు ఆధ్వర్యంలో విచారణ నిర్వహించినట్లు సర్పంచ్ మాదల సత్యవతి తెలిపారు.ఈ విచారణపై ఏపీఓ అప్పలరాజు ను మీడియా మిత్రులు వివరణ కోరగా సర్పంచ్ వి ఆర్పీ పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించడం జరిగిందని, ముందు రోజు వి ఆర్ పీ జుర్రా. సత్యన్నారాయణకు విచారణకు హాజరు కావాలని తెలిపినా అతను హాజరు కాలేదనిమండల కేంద్రం లో నిర్వహించే శుక్రవారం శిక్షణా తరగతులకు సైతం హాజరు కాలేదని తెలిపారు. గ్రామం లో విచారణ సమయంలో సర్పంచ్,గ్రామస్తులు, ఉపాధి కూలీలు ఇచ్చిన సమాచారం ని ఉన్నత అధికారులకు పంపుతున్నామని, ఈ సమాచారం ఆధారంగా వి ఆర్ పీ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ఉన్నత అధికారులు నిర్ణయిస్తారని, పై అధికారుల నుంచి ఆదేశాలు వచ్చేవరకు వి ఆర్ పీ జే. సత్యన్నారాయణ విధులకు హాజరుకారు అని, అతని స్థానం లో వేరే వి ఆర్ పీ విధులు నిర్వహిస్తారని తెలిపారు.

## మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం




**కొయ్యురు అస్త్రం ప్రతినిధి:** కొయ్యూరు మండలం, అంతాడ పంచాయితీ, కొత్తపల్లి గ్రామం లో హిమగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యం లో గిరిజన మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రం మూడు నెలల పాటు నేర్చుకొనుటకు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హిమగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ యం.సత్తిబాబు పాల్గొని మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామం లో మహిళలకు టైలరింగ్ శిక్షణ మూడు నెలలు పాటు ఉచితం గా ఇవ్వడం జరుగుతుందని .శిక్షణ కాలం పూర్తి అయిన వెంటనే ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని,ఈ శిక్షణ బాగా నేర్చుకునట్లయితే చాలా గిరిజన గ్రామాలలో ఆసక్తి ఉన్న మహిళలు అందరికీ రాబోయే కాలం లోకుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో ఏ వి భగవాన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొని మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా టైలరింగ్ నేర్చుకున్న మహిళలకు స్వయం ఉపాధి కి దోహద పడుతుందని అందుకు ప్రతి మహిళా పట్టుదల తో ఈ శిక్షణ వినియోగించు కోవాలని తెలియజేసారు.ఈ శిక్షణ కార్యక్రమం లో లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సి హెచ్ వి యస్ ఆర్ ప్రసాద్ గారు పాల్గొని మాట్లాడుతూ గతంలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది అని తెలియజేసారు.ఈ కార్యక్రమ లో హెల్ప్ సంస్థ సెక్రెటరీ జి .శ్రీనిబాబు , రేవతి చార్టబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బి. శివ లిఫ్ట్ సంస్థ అధ్యక్షులువి .అప్పారావు ,సి.ఆర్. డి ఎస్ డైరెక్టర్ ఏస్. నూకరాజు ,మారుతి విలేజ్ ఫుడ్స్ డైరెక్టర్ కె.శేషు బాబు గ్రామం లోపెద్దలు మహిళ లు పాల్గొన్నారు .

# మండల ప్రజా పరిషత్ కు వాస్తు దోషం???

**అధికారులు మారుతారు మరమ్మత్తులు చేపిస్తారు??**

**ప్రతి అధికారికే వాస్తు ప్రాధాన్యం!!!**

**లక్షలు వ్యయం ఉపయోగం శూన్యం???**





చీడికాడ అస్త్రం ప్రతినిధి : చీడికాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వాస్తు దోషం ఉందా! మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు మారితే చాలు మరమ్మత్తులు ప్రారంభమవుతున్నాయి. వాస్తవంగా కార్యాలానికి వాస్తు దోషం ఉందా లేక నిధులు దుర్వినియోగానికి మరమ్మతులు చేపడుతున్నారా అన్నది అంత చిక్కడం లేదు. అధికారులు మారుతున్నప్పుడల్లా కార్యాలయంలో వాస్తు పేరుతో మరమ్మత్తులు చేపడుతూనే ఉన్నారు. లక్షలు వెచ్చిస్తూనే ఉన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు కానీ ప్రజలు సైతం నోరు మెదపకపోవడంలో ఆంతర్యం అంత చిక్కడం లేదు. సరి కదా.... అధికారులు సైతం ఎన్నిసార్లు మరమ్మతులు చేపడతారు ఎందుకంత నిధులు వెచ్చిస్తారు అనే ప్రశ్నలు సైతం వేయకపోవడం గమనార్హం. దీంతో అధికారి మారినప్పుడల్లా వాస్తు పేరుతో కార్యాలయానికి మరమ్మత్తులు చేపడుతూ లక్షలది రూపాయలు వెచ్చిస్తూనే ఉన్నారు. ఒకసారి మరమ్మత్తులు చేసిన అనంతరం పుట్టిజీలు డెకరేషన్లు, మార్బుల్స్ అంటూ నిధులు వెచ్చించి మరమ్మతులు చేపడతారు. అధికారి మారితే చాలు తనకు అనుకూలంగా లేదని భావించి మరల వాటిని పగలగొట్టడం మరమ్మత్తులు చేయడం పరిపాటిగా అనకాపల్లి జిల్లా చీడికాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి మారిందనకా తప్పదు. గతంలో కార్యాలయం నిర్మించిన అనంతరం కొన్నేళ్లపాటు కొనసాగగా షెడ్లు నిర్మించాలని నిర్మించారు. అనంతరం ఒక దిశలో మరుగుదొడ్లు ఉండాలని మరో అధికారి నిర్మించారు. బార్వధికారి వాస్తు బాగోలేదని కార్యాలయం మేడపై రెండు గదులు నిర్మించి ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ కార్యాలయాలను మేడపైన నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో ఛాంబర్ ముందు ప్రత్యేకంగా గాజువాద్దాలతో గదిని నిర్మించి ఆర్డబ్ల్యూఎస్ కి కేటాయించారు. గత ఎంపీడీవో వచ్చిన అనంతరం ఆ కార్యాలయాన్ని మేడ పైకి మార్చి అది ఖాళీగా విడిచిపెట్టారు. ప్రస్తుత ఎంపీడీవో వచ్చిన అనంతరం వాస్తు పరంగా అది అక్కడ ఉండరాదని వాటిని తొలగించి ఎంపీడీవో ఛాంబర్ ను పూర్తిగా మార్చేందుకు సుమారు 5 లక్షల పైబడి నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపడుతున్నారు. ఈ మరమ్మతులకు ఎంత కేటాయిస్తున్నారు. ఆ నిధులతో ఏమేమి పనులు చేస్తున్నారు అనే అడిగే నాధుడు లేకపోవడంతో నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశాలే అధికంగా కనిపిస్తున్నాయని ఆరోపణలు లేకపోలేదు. దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# కేంద్ర ప్రభుత్వం రూపొందించిన1/70 చట్టానికి తూట్లు

**గిరిజనుల భూములు గిరిజనేతరుల పరం**

**హుకుంపేట చుట్టూ కబ్జాకోరుల దందా???**

**అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకోని అధికారులు????**






**హుకుంపేట అస్త్రం ప్రతినిధి:** అడవుల్లో ఆదివాసీలకే ఆస్తి హక్కు ఉండాలన్న నినాదంతో కేంద్ర ప్రభుత్వం ఐదో షెడ్యూల్లో చేర్చి తెచ్చిన 1/70 చట్టానికి కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం, అంతరించి పోతున్న తెగలను కాపాడలనే లక్ష్యంతో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఆదివాసీలకు రక్షణ కల్పించడం మాట అటుంచి గిరిజనేతరులకు మాత్రం కాసుల పంట పండిస్తోంది. ఇదంతా అధికార యంత్రాంగం ఎదుటే జరుగుతున్నా ఏనాడు అడ్డుకున్న పాపనపోలేదని గిరిజనులు వాపోతున్నారు. అంతేకాదు కొంతమంది గిరిజన నాయకుల బినామీ అవతారం ఎత్తి అక్రమార్కులతో లాలుచి వ్యవహారం నడుపుతుండడంతో జిల్లాలోని మెజార్జీ భూ కమతాలు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. ప్రభుత్వం పట్టాలు ఇచ్చినా బలమున్నోడిదే రాజ్యం అన్నట్లుగా అమాయాక గిరిజాలను మోసం చేస్తున్నారు . అనంతరం దర్జాగా క్రయవిక్రయాలు జరుపుతూ రెండు చేతులా ఆర్జిస్తున్న పరిస్థితి జిల్లాలో షరా మాములుగా తయారైంది.

**అవినీతి అదికారులదే కీలక పాత్ర..**

చట్టాలను రక్షించాల్సిన అధికార యంత్రాగమే భూ భకాసూరుల కొమ్ము కాస్తూ మామూళ్ల మత్తుతో తూలడమే కాకుండా ఏకంగా నిజాం కాలం నాటి నక్షాలనే సమూలంగా మార్చి వేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హుకుంపేట లో గిరిజన మహిళా ఈ స్థలం నాది తమిళ్ నాడు కి చెందిన ఆలీ అక్రమంగా నిర్మాణం చేశారని నా స్థలం నాకు ఇప్పించాలని దాదాపు 20 రోజులు దీక్షలు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

**గిరిజనులకే సంపూర్ణ హక్కులు..**

ఏజెన్సీ ఏరియాగా గుర్తించిన ప్రాంతంలో 1/70 చట్టం ప్రకారం గిరిజనులకు మాత్రమే భూములపై సంపూర్ణ హక్కులు ఉంటాయి. ఆ భూములు గిరిజనేతరులకు ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించడం కానీ, హక్కులు కల్పించడం కానీ చేయకూడదు. ఒక వేళ గిరిజనులు వ్యక్తిగత అవసరా నిమిత్తం భూములు విక్రయించాల్సి వచ్చినా గిరిజనులకు మాత్రమే అమ్మ జూపాలి. లేదా ప్రభుత్వానికి విక్రయించాలి. తిరిగి ప్రభుత్వం సదరు భూములను గిరిజనులకు తప్పా ఇతర వర్గాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ హక్కులు కల్పించకూడదు. ప్రజాప్రయోజనాల రీత్యా భూమి అవసరమైతే సంబంధిత గ్రామ పంచాయతీలలో గ్రామసభ ద్వారా తీర్మానం చేసి మాత్రమే అక్కడ గిరిజనేతరులకు లేదా ప్రభుత్వానికి భూమిని ఇవ్వాల్సి ఉంటుంది. ఒక వేళ గిరిజనేతరులు ఆయా స్థలాలను ఆక్రమించినా, కొనుగోలు చేసినా అధికారికంగా వారికి ఎలాంటి హక్కులు ఉండవు.అదే సమయంలో రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం గిరిజన భూములు అన్యాక్రాంతం కాకుండా సంబంధిత అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతూ పరిస్థితిని సమీక్షించాల్సి ఉంటుంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలకు 1/70 చట్టం అమలును బాధ్యతలను అప్పగించారు. దీన్ని సదరు సంస్థలు పట్టించుకోక పోవడంతో అక్రమార్కులు క్రయవిక్రయాలు జరుపుతూ నిర్మాణాలు చేపడుతున్నారు. ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేపట్టి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

**1/70 చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి.. ఆదివాసీ సంఘాలు**

గిరిజనుల ప్రయోజనాలను పరిరక్షించే 1/70 చట్టాన్ని అధికారులు కచ్చితంగా అమలు చే యాలి. అధికారులు ఉదాసీనతగా వ్యవహరించడంతో గిరిజనేతరులు తమ భూముల్లో తిష్ఠ వేసి యథేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. జిల్లా ఏర్పాటై కలెక్టర్ ఉన్నచోట కూడా ఇలాంటి అక్రమాలు జరుగడం దారుణం. ముఖ్యంగా అల్లూరి జిల్లా పట్టణంలో కూత వేటు దూరంలో ఉన్న హుకుంపేట లో గిరిజన చట్టానికి యథేచ్ఛగా తూట్లు పోడుస్తున్నారు. ఐటీడీఏ కూడా ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు.పాడేరు మొదలుకొని హుకుంపేట మండల కేంద్రం వరకు అడ్డగోలుగా జరుగుతున్న అక్రమా లు అధికారుల కళ్లకు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు వీటికి అడ్డుకట్ట వేయాలి.

**ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. జై భారత రాష్ట్ర ఏస్టి పోరాట వేదిక అద్యక్షులు, రేగం లక్ష్మణ్**

ఏజెన్సీలో అక్రమంగా గిరిజనేతరులు నిర్మించిన భవనాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతాం. పట్టణంలో గిరిజనుల భూములను ఆక్రమిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. తమిళనాడు కు చెందిన ఆలీ అనే వ్యక్తి గిరిజన మహిళా స్థలం లో స్థలం 60 లక్షల భవనం నిర్మించారు అధికారులు సమగ్ర సర్వే చేపట్టి వారి కుటుంబానికి న్యాయం చేయాలి.